డివైఈవోలు, ఎంఈవోలతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి డిఇఒ వెంకటకృష్ణారెడ్డి

బదిలీల్లో అందరికీ సమన్యాయం

ఇన్‌ఛార్జి డిఇఒ ఎం.వెంకటకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురంసిటీ

టీచర్ల బదిలీల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరక్కుండా అందరికీ సమన్యాయం చేయాలని ఆర్జేడీ, ఇన్‌ఛార్జి డీఈవో ఎం.వెంకటక్రిష్ణారెడ్డి డీవైఈవోలు, ఎంఈవోలను ఆదేశించారు. మంగళవారం నగరంలోని జిల్లా సైన్స్ సెంటర్లో టీచర్ల బదిలీలపై ఉమ్మడి అనంతపురం జిల్లా డీవైఈవోలు, ఎంఈవోలు, ఎంఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా టీచర్ల బదిలీల షెడ్యూల్ వచ్చిందన్నారు. జీరో సర్వీస్, ఐదేళ్లు, ఎనిమిదేళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ బదిలీలకు అర్హులన్నారు. బదిలీలకు దరఖాస్తు చేసుకున్న ప్రతిదరఖాస్తున్ని క్షుణంగా పరిశీలించాలన్నారు. ప్రైమరీ, యుపి, హైస్కూల్ యూడైస్ కరెక్ట్‌గా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. ఎల్‌పిటి, పిఈటీ, ఫిజికల్ సైన్స్ టీచర్లు ఎక్కడ పనిచేస్తున్నారో వారి వివరాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. సాయంత్రంలోపు ఖాళీల వివరాలను పక్కాగా అందజేస్తే వాటిని తాము బుధవారం కమిషనర్ వద్దకు తీసుకెళ్తామన్నారు. మెడికల్, స్పౌజ్ సర్టిఫికెట్లను కరెక్ట్‌గా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. బదిలీల్లో ఏమైనా సందేహాలుంటే తమ దష్టికి తీసుకురావాలన్నారు. డీవైఈవోలు, ఎంఈవోలు అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఉద్యోగులతో సమన్వయం చేసుకుని బదిలీ ప్రక్రియను ప్రశాంతంగా, పారదృకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ డీవైఈవో రంగస్వామి, ధర్మవరం డీవైఈవో మీనాక్షి, అనంతపురం డీవైఈవో పద్మప్రియ, గుత్తి డీవైఈవో శంకర ప్రసాద్, అనంతపురం డీఈవో ఆఫీస్ ఏడీ క్రిష్ణయ్య, శ్రీ సత్యసాయి జిల్లా డీఈవో ఆఫీస్ ఏడీ నాగరాజు, సూపరింటెండెంట్లు శ్రీనాథ్, ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

పిఏబిఆర్‌కు మహర్దశ వచ్చేనా..?

పిఏబిఆర్ జలాశయం..

- ఈ నెల కేంద్ర నిపుణుల బృందం రాక
- డ్యామ్ భద్రతపై కమిటీ పరిశీలించే అవకాశం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో ప్రధానమైన జలాశయాల్లో పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పిఏబిఆర్) ఒకటి. 11 టిఎంసిల నిలువ సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే అనేక లోపాలు చోటు చేసుకున్నాయి. దీంతో ఇప్పటికి ఐదున్నర టిఎంసిలకు మించి నిలువ చేయలేని పరిస్థితుల్లో ప్రాజెక్టు ఉంది. క్రస్టు గేట్లు స్లూయిస్ నుంచే నీరు లీకేజీ అవుతోంది. దీన్ని నివరించేందుకు గ్రౌటనింగ్ పనులు చేశారు. అయినా పూర్తి స్థాయిలో నిలువరించలేకపోయారు. వర్షాలు అధికంగా వచ్చినా అవకాశముండి నీటిని నిలువ చేయడం లేదు. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టు లోపలి భాగంలో జియో మెమ్రైన్ చేసి నీటిని నిలువ చేయాలన్న ఆలోచన ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్నా డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు (డ్రిప్) కింద దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రాజెక్టుల పునరుద్ధరణ పనులు చేపడుతోంది. మూడు విడతల్లో చేపడుతున్న పనుల్లో మొదటి విడతలో కొన్ని పూర్తయ్యాయి. ప్రస్తుతం రెండో విడత కింద ఆయా రాష్ట్రాల్లో కేంద్ర బృందాలు పర్యటించి అవసరమనకున్న ప్రాజెక్టులను పరిశీలించి పునరుద్ధరణ పనులు చేపట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రెండో విడత కింద రాష్ట్రంలో నాలుగు ప్రాజెక్టులను కేంద్ర నిపుణుల బృందం పరిశీలించనున్నారు. ఈ నెల మూడవ వారంలో ఈ బృందం రాష్ట్రానికి వచ్చే అవకాశముంది. అందులో జిల్లాలోని పిఏబిఆర్ ప్రాజెక్టు ఉన్నట్టు సమాచారం. దీంతోపాటు ప్రకాశం జిల్లాలో రోళ్లపాడు, పశ్చిమగోదావరి జిల్లాలో తమ్మిలేరు. కడప జిల్లాలో సోమశిల ప్రాజెక్టులున్నట్టు సమాచారం. నిపుణుల బృందం పరిశీలించి ఈ ప్రాజెక్టు పునరుద్ధరణ ఆవశ్యమని భావిస్తే డ్రిప్ కింద చేర్చడం జరుగుతుంది. తద్వారా ప్రత్యేకంగా నిధులను విడుదల చేసే అవకాశమున్నట్టు జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ సమాచారం రావడంతో జిల్లాలోని జలవనరుల శాఖ అధికారులు నివేదికలను రూపొందించే పనిలో పడ్డారు. ఈ ప్రాజెక్టు అవశ్యకత, డ్యామ్ లోటుపాట్లను నిపుణుల బృందానికి వివరించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ బృందానికి సరైన సమాచారాన్ని అందించి, ప్రాధాన్యతను వివరించేందుకు వీలుగా జలవనరుల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో ప్రధానమైన ప్రాజెక్టు కూడా కావడంతో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. కమిటీ ఈ ప్రాజెక్టు డ్రిప్ జాబితాలో చేరిస్తే ఇప్పటి వరకున్న ఆటంకాలు, సమస్యలు కొంత వరకు తొలగి, పూర్తి స్థాయి సామర్థ్యంతో రిజర్వాయర్‌లో నీరు నిలువ ఉంచేందుకు వీలు కలుగుతుంది.

నివేదికలు రూపొందిస్తున్నాం..

కేంద్ర నిపుణుల బృందం వస్తున్నట్టు ప్రభుత్వం నుంచి సమాచారం అందింది. ఈ మేరకు అవసరమైన నివేదికలను ఇంజనీర్లను ద్వారా రూపొందించే పనిలో ఉన్నాం. వారు వచ్చే సమయానికి అన్ని సిద్ధం చేసి ప్రాజెక్టు ఆవశ్యకతను వారికి వివరించి జిల్లాకు ప్రధాన ప్రాజెక్టును డ్రిప్‌లో ఉండే విధంగా కృషి చేస్తాం.

రాజశేఖర్‌బాబు,
హెచ్‌ఎల్‌సి, ఎస్ఇ.

వేగవంతంగా కారుణ్య నియామకాలు : జెసి

అధికారులతో మాట్లాడుతున్న జెసి కేతన్‌గార్గ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఏపీఎస్ఆర్టీసీ, గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించిన కారుణ్య నియామకాల ప్రక్రియను త్వరతగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్లో కారుణ్య నియామకాల ప్రక్రియపై జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నియామకం తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటిగా సంబంధిత శాఖలలో వారి అర్హతల మేరకు నియామకాలు చేపట్టాలని, తరువాత వారిని జిల్లాలోని వివిధ శాఖల్లోని ఖాళీలతో భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గాయత్రిదేవి, సచివాలయాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జేబీసీకి గండిపడి బయటకు వెళ్తున్న నీరు

జిబిసి కెనాల్‌కు మరోసారి గండి

కొనసాగుతున్న అధికారుల నిర్లక్ష్యం వృథాగా పోతున్న నీరు'

ప్రజాశక్తి ఉరవకొండ

విడపనకల్లు మండలం కరకముక్కల వద్ద గుంతకల్లు బ్రాంచ్ కెనాల్(జీబీసీ)కు మరోసారి గండి పడింది. దీంతో సాగు, తాగునీరు వథాగా పోతున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు జీబీసీకి గండి పడడం గమనార్హం. తరచూ కాలువకు గండ్లు పడడం, గట్లు దెబ్బతిని నీటి సరఫరా ఆగిపోతుండట సర్వసాధారణం అవుతోంది. కాలువ కింద ఉరవకొండ, గుంతకల్లు, ఆలూరు నియోజకవర్గంలో సుమారు 20 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. ఇలా నిత్యం నీరు వృథాగా పోతుండడం వల్ల ఈ ప్రాంత రైతులు అందరూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జీబీసీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావతం అవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతూ కాలువల పర్యవేక్షణే గాలికొదిలేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు సమస్యను గుర్తించి శాశ్వతం పరిష్కార మార్గాలు చేపట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

స్కిల్ క్యాలెండర్ విడుదల చేయండి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ స్కిల్ క్యాలెండర్ విడుదల చేయాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా వ్యాప్తంగా 8 నియోజకవర్గాల్లో నిర్వహిస్తోన్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, 2022-23 స్కిల్ డెవలప్‌మెంట్ ప్రణాళికపై జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కిల్ క్యాలెండర్‌ను గ్రామ, వార్డు సచివాలయాలు, కళాశాలలు, పరిశ్రమల వద్ద పోస్టర్ల రూపంలో ప్రచారం చేసి జిల్లాలోని మారుమూల ప్రజలు కూడా చేరువకావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాల గురించి లబ్దిదారులకు, ఉద్యోగ కల్పన చేసే పరిశ్రమలకు తెలిసినప్పుడే ఎక్కువ మందికి శిక్షణ ఇవ్వడం, అంతే స్థాయిలో ఉద్యోగ కల్పన చేయడం సాధ్యమవుతుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. స్కిల్‌డెవలప్ మెంట్ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత లబ్ధిదారులు సొంతంగా అప్ స్కిల్లింగ్ చేసుకునే అవకాశాలపై అవాగహన కల్పించాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు, హెచ్‌ఐవి బాధితులకు పరిశ్రమల సహకారంతో ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి నేరుగా ఉద్యోగాలు అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ఏపీడీ ఈశ్వరయ్య, జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ అధికారి ఆనంద్ రాజ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ నాగముని, మెప్మా పీడీ విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల కేంద్రం ఏడీ రాజశేఖర్‌రెడ్డి, మహాత్మా గాంధీ నేషనల్ ఫెలో శ్రీనివాస్, ఎన్ఏసీ ఏడీ గోవింద రాజులు, రూడ్ సెట్ డైరెక్టర్ లోక్‌నాథ్ రెడ్డి, సీడాప్ జేడీఎం సూర్యనారాయణ, జిల్లా ఎంప్లాయి మెంట్ అధికారి కల్యాణి, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ మస్తాన్, సహాయ కార్మిక అధికారి రాధా రమాదేవి, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులపై నిర్లక్ష్యం తగదు

15న డిపిఒ కార్యాలయం వద్ద ధర్నా : సిఐటియు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

స్వచ్ఛ భారత్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు 575 పంచాయతీల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికులు వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. చాలీచాలని జీతాలతో వారి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ఈ వేతనాలను కూడా ప్రభుత్వం సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని చెప్పారు. పంచాయతీలో పరిశుభ్రతకు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరించడం సరికాదన్నారు. స్వచ్ఛభారత్ కార్మికులకు దాదాపు తొమ్మిది నెలలుగా వేతనాలు ఇవ్వలేదన్నారు. 11వ పీఆర్సీ ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలన్నారు. స్వచ్ఛభారత్ కార్మికులందరినీ పంచాయతీలోకి విలీనం చేసుకుని వారికీ వేతనాలు పెంచి, బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరారు. పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఈనెల 15న డిపిఒ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ధర్నాలో పంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తున్న మేయర్ వసీం తదితరులు

పారిశుధ్యం మెరుగునకు సహకరించండి

నగర మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలో ప్రతి ఒక్కరూ పారిశుధ్యం మెరుగునకు సహకరించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. నగరంలోని 24వ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీలో క్లాప్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంపై మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొని క్లాప్ కార్యక్రమ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు చెత్తను చెత్త బండి వచ్చినప్పుడు అందులో వేయాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల దుర్గంధం వెదజల్లడమే కాకుండా పారిశుధ్య సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ఇంటింటికీ మూడు రకాల డస్ట్ బిన్‌లు పంపిణీ చేశామన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరువేరు చేసి ఇంటి వద్దకే చెత్త సేకరణకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని ప్రజలకు సూచించారు. అందరి సహకారంతోనే నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్ చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం డివిజన్ పరిధిలో జరుగుతున్న సిమెంట్ రోడ్ పనులను పరిశీలించి నాణ్యతతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సంపంగి రామంజినేయులు, కమల్ భూషణ్, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఓబిరెడ్డి, మాజీ కార్పొరేటర్ పోతులయ్య, ఎంహెచ్ఒ గంగాధర్ రెడ్డి, నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

రైతులకు భరోసా ఇవ్వని సమీక్షలు ఎందుకు ?

మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

బిసి ప్రజాప్రతినిధులను మంత్రి అవమానించడం బాధాకరం

అనంతపురం టిడిపి పార్లమెంటు అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వర్షాలతో రైతులు పండించిన పంటలు పూర్తిగా దెబ్బతిని నష్టపోతే, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభుత్వం తరుపున భరోసా ఇవ్వకుండానే సమీక్షలు నిర్వహించడం ఏమిటని టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ప్రశ్నించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనపై ఆయన టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఘాటుగా స్పందించారు. నాలుగు రోజుల క్రితం రాష్ట్రం, జిల్లాలో అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురిశాయన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు తడిసి నష్టం వాటిల్లిందన్నారు. వర్షాలతో పాటు మంత్రి కూడా జిల్లాకు వచ్చారన్నారు. రైతులను ఆదుకుంటామని నోటి మాట కూడా మాట్లాడకుండా మంత్రి సమీక్షలు ముగించుకుని వెళ్లిపోయారన్నారు. పెద్ద ఎత్తున వరి, పత్తి, కంది, చెరకు, మిరప పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయి తీవ్ర ఆవేదనలో ఉన్నారని తెలిపారు. మంత్రి వచ్చినప్పుడు అధికారులతో సమీక్షించడం గాని, సహాయక చర్యలు ఏ విధంగా చేపట్టాలి, ప్రభుత్వం నుంచి పరిహారం ఇస్తామనో వంటి భరోసా కల్పించే చర్యలు తీసుకోలేదన్నారు. మాట మాత్రంగానైనా జిల్లాలో పంట నష్టం జరిగింది.. ప్రభుత్వం ఆదుకుంటుందన్న మాటే రాకపోవడం దురదృష్టకరం అన్నారు. మంత్రి చాలా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారన్నారు.మ కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల సమీక్షల్లో భైరవానితిప్ప ప్రాజెక్టు గురించి మాట్లాడలేదన్నారు. ఉరవకొండలో అన్నదమ్ముల కొట్లాటలను సర్ది చెప్పడానికే సరిపోయిందన్నారు. ఆ నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు బిందు సేద్యం ద్వారా సాగునీరు ఇచ్చి రైతులను ప్రోత్సహించే మాటను మరిచారన్నారు. నియోజకవర్గాల సమీక్షలు ఆయా నియోజకవర్గంలోని రెడ్ల నాయకత్వంలో సమీక్షలు నిర్వహించారన్నారు. అధికారంలో ఉన్న పార్టీ ఇంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం బాధాకరం అన్నారు. బిసిలకు పెద్ద పీఠ వేయడం అంటే బిసి ప్రజాప్రతినిధులు, నాయకులను అవమానించడమేనా అంటూ ప్రశ్నించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక్కరూ కూర్చొని ఉంటే మంత్రి ఉషశ్రీచరణ్, ఎంపీ తలారి రంగయ్య, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలు నిలబడ్డారని తెలిపారు. వైసిపిలో బిసిల స్థానం ఏమిటో మంత్రి చాలా స్పష్టంగా ప్రకటించారని తెలిపారు. అనంతపురం సమీక్షలో దళిత నాయకురాలు ఆర్‌టిసి రీజియన్ చైర్‌పర్సన్ మంజుల కన్నీటి పర్యవంతం అవుతుంటే పట్టించుకోరా అని ప్రశ్నించారు. బిసిలను అవమానించడానికి, దళితులను కన్నీరు పెట్టించడానికి సమీక్షలు పెట్టారా అంటూ ఎద్దేవా చేశారు. రెడ్ల దర్బార్ అనుకుంటే వచ్చే ఎన్నికల్లో బిసిలు, దళితులు వైసిపికి పాడె కడతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అగ్రవర్ణ దురహంకారంతో పరిపాన చేస్తే ఎక్కువ రోజులు సాగవన్నారు. ఇలాంటి శాడిస్టులు, సైకోలు రాజకీయాల్లో ఉండటానికి అర్హులు కాదన్నారు. ఇప్పటికైనా దళితులు, బిసిలు మేలుకోవాలని పిలుపునిచ్చారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారమివ్వాలి

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మాండౌస్ తుపాను వల్ల కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిని కోట్లది రూపాయలు నష్టపోయారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎకరాకు రూ. 30 వేలు పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా బొమ్మనహాల్, కణేకల్, ఉరవకొండ, వజ్రకరూర్, కూడేరు, గుంతకల్, పుట్లూరు, తాడిపత్రి, శింగనమల, నార్పల, గార్లదిన్నె, అనంతపురం రూరల్ మండలాల్లో వరి, వేరుశనగ, మిర్చి, పత్తి, పప్పుశనగ, కంది, చెరకు, జొన్న, పండ్లతోటలు వంటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. రైతులు కోట్లాది రూపాయలు నష్టపోయారని తెలిపారు. అసలే వాతావరణ పరిస్థితులు, కల్తీ విత్తనాలతో ఇప్పటికే పంటలు దెబ్బతిన్న రైతాంగానికి గోరుచుట్టు మీద రోకటి పోటులా మాండౌస్ తుపాను నష్టం కలిగించిందన్నారు. తుపాను కారణంగా కల్లాలలో వున్న వరి ధాన్యం తడిసి పోయిందన్నారు. అసలే తేమ శాతం, గోనె సంచుల కొరత, రవాణా సమస్యలతో జిల్లాలో ప్రభుత్వం ధాన్యం అమ్మకాలు జరపక పోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తడిసిన ధాన్యంతో సహా మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఒటిఎస్ కింద రూ.78.36 లక్షలు పంపిణీ

కణేకల్లు : ఒటిఎస్ ద్వారా 24 మందికి రూ.78.36 లక్షలు చెల్లించినట్లు జెడిఎ చంద్రనాయక్ తెలిపారు. కణేకల్లులోని వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్రంలో వ్యవసాయ పనులు చేసిన పలువురికి రూ.1.18 కోట్లు చెల్లించవలసి ఉండగా ఒటిఎస్ ద్వారా రూ.78.36 లక్షలు చెల్లించేందుకు ఒప్పించి రాతపూర్వకంగా వారితో అనుమతి తీసుకున్నట్లు జెడిఎ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను రాష్ట్ర అధికారులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఒటిఎస్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎ మదిలేటి, ఎడిఎ లు ఓబుళపతి, రవి, కణేకల్లు వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పేపర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మోడల్ పేపర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

యుటిఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన పదోతరగతి పరీక్షలకు సంబంధించి మోడల్ పరీక్ష పత్రాలను స్థానిక జెడ్‌పిహెచ్ స్కూలులో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీ గ్రేడ్‌లో ఉన్న పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా మోడల్ పరీక్ష పేపర్లను తయారు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పదవ తరగతి విద్యార్థులు డి గ్రేడ్ నుండి బి, ఎ గ్రేడ్‌కు రావడానికి మోడల్ పేపర్లు ఉపయోగపడతాయన్నారు. వీటిని ప్రాక్టీస్ చేస్తే తప్పకుండా ఉత్తీర్ణత సాధిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యాయులు ఆంజనేయులు, సునీత, రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

బ్రహ్మసముద్రం : స్థానిక ఎస్సీ బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాసులు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. వర్షాలు పడుతుండడం, సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో ఆయన తన సొంత డబ్బులు ఖర్చుచేసి విద్యార్థుల సౌకర్యార్థం 140 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు.

మహారాజశ్రీ గుత్తి జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
E.P.No:10/2019 in O.S.NO:124/2017
Between:
కె.సత్యగోవిందయ్య ...డిక్రీ హోల్డరు
మరియు
అంబటి వెంకటరాముడు ...జడ్జిమెంటు డెట్టారు
To
అంబటి వెంకటరాముడు S/o లచ్చన్న వ్యాపారము, క్రిష్ణపాడు గ్రామం, పెద్దవడుగూరు మండలం.
J.Dr కు OR21 R54, C.P.C.నోటీసు
డిక్రీహోల్డరు, తనకు వసూలు కావలసియున్న డిక్రీ మొత్తము వసూలు కొరకు నీ స్వాధీనానుభవములో యున్న E.P షెడ్యూలు ఆస్తిని కోర్టు ద్వారా జప్తు చేసి యున్నారు. అందులకు నీకు ఆక్షేపణలున్న యెడల 03-01-2023వ తేదిన ఉదయం 10:30 గం॥లకు స్వయముగా కానీ వకీలు ద్వారా కానీ పై కోర్టుయందు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల, నీ పరోక్షమునందు E.P ను విచారించి తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
జి.శ్రీకాంత్ రెడ్డి, D.Hr వకీలు, గుత్తి

In the court of the Hon'ble 2nd Addl. Junior Civil Judge, Ananthapuramu
O.S. No:1226/2019
Between:
M.Aswini ...plaintiff
V/S
M.Adinarayana ...Defendant
Notice to Defendant.
To
M.Adinarayana S/o M.Aswarthappa aged 43 years Hindu Residing at D.No:2-158-2, B.C.Colony, Kurugunta Village, Ananthapur Rural manda, Ananthapuramu District.
పై నెంబరు దావా లోని ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 29-12-2022 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆ దినం ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గాని హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని ఎడల పై దావా మీ పరోక్షమునందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.NAGARJUNA REDDY,
Advocate for the plaintiff
Cell:9440874191

In the court of the Prl. Senior Civil Judge, Ananthapuramu
E.P.No.107/2018 in O.S. No:554/2017
Between:
S.Lakshmi devi ...Petitioner/D.Hr
and
1. K.Sambaiah, 2.V.Veeraiah Achari ...Respondants/J.Drs
J.Dr 2 కి నోటీసు
J.Dr2:V.Veeraiah Achari S/o Krishna Murthy, Residing at D.No:8/86, Shop No:2, Near Head Post office Ananthapuramu Town.
పై కేసులో అర్జీదారుడు డిక్రీ మొత్తము రాబట్టుకొను నిమిత్తం షెడ్యూలు దాఖలా ఆస్తిని కోర్టులో వేలము వేయడానికి అర్జీదాఖలు చేసియున్నారు. ఇందులకు మీకేమైన ఆక్షేపణలున్న యెడల పై కోర్టు వారి ఎదుట 21-12-2022 వ తేది ఉదయం 10:30 గం॥లకు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ తెలుపుకొనవచ్చును. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
R.RAMA KUMAR, K.NAGARAJU,
Advocates Ananthapuramu

In The Court of The Senior Civil Judge, Gooty
E.P.No:82/2015 in O.S.No:10/2013
Between:
D.Siva Prathap Reddy S/o Basi Reddy, R/at Tadipatri Town. Ananthapuramu Dist.... ...Petitioner/D.Hr
and
Bille Ramudu Died by L.Rs (1) Bille Aruna W/o Late Bille Ramudu, (2) Bille Anitha D/o Late Bille ramudu, (3) Bille Aravind S/o Late Bille ramudu, All Are Residing at, D.No:1/467-2, Ist Ward, Sunkulamma Palem, Tadipatri Town, Ananthapuramu Dist ...Respondants/J.Drs
వేలం ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై కేసులో డిక్రీ హోల్డరుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంటు డెట్టార్లుకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టునందు 26-12-2022 వ తేది ఉదయం 10:30 గం॥లకు బహిరంగా వేలం ద్వారా విక్రయించుటకు కోర్టువారు నిర్ణయించి యున్నారు. సదరి ఆస్తిని కొనవలచిన వారు కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.
SCHEDULE
The bearing D.No:1-467-3, Assingment No:223, Which is within the open site bearing T.S.No:392 A.0.30 Paiki 0.01 1/4 situated within R.D. of Ananthapuramu and S.R.D of Tadipatri forming part of 1st ward Sunkulamma palem of Tadipatri Municipal Limits,
Boundaries:
East: Hut of Boggula Kullayappa
West: Open site used colt and other vehicles.
North: House of Talari Musalakka
South: Delapilated House of Sreeramulu
Open site Measuring:
East-West :15 Feets
North-South: 33 Feets
D.Hr Value RS:10,00,000/-
Amin Value RS:22,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
టి.ధనుంజయ, D.Hr వకీలు, గుత్తి
సెల్:8341663131

సృజనాత్మకతను పెంపొందించడమే ధ్యేయం

జై కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు

ప్రజాశక్తి-ఉరవకొండ

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే ధ్యేయంగా మండల స్థాయి సైన్స్ ఫేర్ పోటీలు నిర్వహించినట్లు జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు పేర్కొన్నారు. ఉరవకొండ ఎస్‌కె ప్రభుత్వ హైస్కూల్లో రెండు రోజుల పాటు మండల స్థాయి సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సైన్స్, మాథ్స్ సబ్జెక్టులలో అద్భుతంగా ప్రయోగాలు చేసిన 15 మంది విద్యార్థులకు జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్, రజిని కుమారి, దాదావలి చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. ముఖ్య అతిథులుగా జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ మమత, హైస్కూల్ హెచ్ఎం వీరన్న, కార్యనిర్వాకులు బండి శ్రీనివాసులు, సాకే భాస్కర్, సుజాత పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా జూనియర్ కాలేజీ అధ్యాపకులు వ్యవహరించారు.

గుత్తి : జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనకు గుత్తి విద్యార్థులు ఎంపికయ్యారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు మండల స్థాయి సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ బాలికల కళాశాల అధ్యాపకులు రాము, రమేష్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రదర్శనలో జరిగిన 5 అంశాలలో రిషిత, గౌతమి, హర్షవర్ధన్, బెన్నీ, సభిత విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉషారాణి, ఉపాధ్యాయులు శ్రీధర్ గౌడ్, శామ్యూల్, ప్రతాప్, నాగరాజు, నాగమణి, రాధిక, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు. : పుట్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన మంగళవారం ముగిసింది. మండలంలోని ఏడు పాఠశాలలకు చెందిన విద్యార్థులు 35 ప్రాజెక్టులతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇందులో ఐదు ప్రాజెక్టులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. పుట్లూరు ఎపిసెస్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి చరణ్‌తేజ్, గూడూరు జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి నందకిశోర్, కడవకల్లు జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ 10వ తరగతి విద్యార్థి జశ్వంత్‌రెడ్డి, గూడూరు జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి స్వప్న, గూడూరు జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ 7వ తరగతి విద్యార్థి వర్షితారెడ్డి ప్రదర్శించిన నమూనాలను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నాగమల్లి ఓబులేసు

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులను ల్యాబ్‌లో ప్రదర్శించారు. పర్యావరణం-మార్పులు, ఈకో ఫ్రెండ్లీ, మేథమేటికల్ మోడలింగ్ తిదితర ప్రాజెక్టులను ప్రదర్శించారు. నమూనాలను తయారు చేసిన విద్యార్థులను పలువురు అభినందించారు.

ఇదేం ఖర్మ.. కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరనాయుడు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

తెలుగుదేశం పార్టీ ప్రత్యేకంగా రూపొందించిన ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని వేగవంతం చేసి ప్రజల అభిప్రాయాల మేరకు సమగ్రంగా సర్వే నివేదికలు రూపొందించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కార్యకర్తలను బలోపేతం చేసి ఓటర్లకు నమ్మకం కలిగించే విధంగా పార్టీ నాయకులు వ్యవహరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ నిర్దేశించిన సర్వే లక్ష్యాలను తొందరగా, సమగ్రంగా పూర్తిచేయాలని ఉమా తెలియజేశారు. సర్వే పనులు చురుగ్గా చేపట్టి, వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలనలి కోరారు. నాయకులు దొడగట్ట నారాయణ, కొల్లప్ప, మురళి, తలారి సత్యప్ప, బోగేష్, బిక్కి గోవిందరాజులు, మల్లికార్జున, పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులుగా లక్ష్మణమూర్తి

కళ్యాణదుర్గం : ఎపి ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులుగా కుందుర్పి లక్ష్మణమూర్తిని ఎన్నుకున్నారు. మంగళవారం ఆర్‌జె ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాయలసీమ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. లక్ష్మణమూర్తి సేవలను గుర్తించి కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులుగా నియమించారు.

15న పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

స్వచ్ఛభారత్ కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం (డిపిఒ) వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కడప రోడ్డులో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేయాలని, జీవో 551 అమలుచేయాలని, జీవో 132 ప్రకారం కనీస వేతనాలు కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం డిపిఒ కార్యాలయం వద్ద చేస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జగన్మోహన్ రెడ్డి, కవిత, పంచాయతీ కార్మికులు రామలక్ష్మమ్మ, లక్ష్మి, చలపతి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఒలపై పని ఒత్తిడి తగ్గించాలి

అనంతపురం కలెక్టరేట్ : గ్రామ రెవెన్యూ అధికారులకు శాఖా సంబంధిత పనులు కాకుండా ఇతర శాఖల పనులు అప్పగించరాదని, భూ సర్వే వల్ల కలుగుతున్న పని ఒత్తిడి తగ్గించాలని విఆర్‌ఒల సంఘం జిల్లా అధ్యక్షులు మన్మథరెడ్డి తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండోవ రోజు తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఒలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విఆర్‌ఒల సంఘం జిల్లా అధ్యక్షులు మన్మథరెడ్డి మాట్లాడుతూ విఆర్‌ఒలపై రెవెన్యూ శాఖ పనుల కంటే ఇతర శాఖ పనులు అధికంగా ఉంటున్నాయని అన్నారు. విఆర్‌ఒల విధులు సమయపాలన లేకుండా, పని గంటలు అంటూ లేకుండా నిత్యం ఏదో ఒక పని అప్పగిస్తూ ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. విఆర్‌ఒలకు కంప్యూటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి విఆర్‌ఒల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, జిల్లా కోశాధికారి సురేంద్ర, మండల అధ్యక్షుడు ఆనందరావు, నాయకులు విఘ్నేష్, సురేంద్ర, రవి, పల్లవి, అలేఖ్య, ఓబుళమ్మ, జరీనా పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తమ స్వగృహంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విడుదలైన రూ.44 లక్షలు విలువజేయు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమది ప్రజా ప్రభుత్వమని, నిత్యం పేదల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. వైద్యం కోసం పేదవారు ఇబ్బందులు పడకుండా ఆరోగ్యశ్రీ పథకాన్ని పటిష్టం చేసినట్లు చెప్పారు. 2019 వరకు ఆరోగ్యశ్రీ కింద వైద్య చికిత్సలు 1059 మాత్రమే ఉండేవని, జగన్ సీఎం అయ్యాక వాటి సంఖ్య 2059కి పెంచారన్నారు. తాజాగా వైద్య చికిత్సలను 3225కు చేశారని తెలిపారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రులను నాడు-నేడు కింద అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 17 మెడికల్ కళాశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అర్బన్ హెల్త్ సెంటర్లు, విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి పేదవాడికి వైద్యాన్ని మరింత చేరువ చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ కింద చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో కూడా చికిత్సలు అందిస్తున్నామన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ఆత్మకూరులో మాట్లాడుతున్న జెడ్‌పి సిఇఒ భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపిడిఒ కొండన్న, ఈవోఆర్డీ సత్తిబాబు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెడ్‌పి సీఈవో భాస్కర్‌రెడ్డి పాల్గొని పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, ఎనర్జీ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పుట్లూరు : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఆనంద్‌ప్రసాద్, ఏపీ వెంకట్రామిరెడ్డి, ఏపీవో చెన్నకేశవులు, వీఆర్వోలు, ప్రధానోపాధ్యాయులు, విహెచ్ఎలు, విఎఎలు, వెటర్నరీ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు మహిళా పోలీసులు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ బి.రామకృష్ణ, ఈవోఆర్డీ కమలాబాయి ఆధ్వర్యంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ, వీఆర్వోలు, హెడ్మాస్టర్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, యానిమేటర్లు పాల్గొన్నారు.

బెలుగుప్ప : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నందు సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ సెక్రటరీలు వివిధ శాఖల అధికారులకు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంపిపి పెద్దన్న, అధ్యక్షుడు శివలింగప్ప, జెడ్పిటిసి భర్త త్రిలోక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పావతి, ఎంపీడీవో యాదవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళికల ఆవశ్యకతను గుర్తించాలని ఎంపిడిఒ కొండయ్య సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాయదుర్గం మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి పేర్కొన్నారు. విడపనకల్ మండలం గడేకల్ గ్రామ పంచాయతీలో సర్పంచి సుశీల ఉమాశంకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామ సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం మూడేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా గ్రామంలోని 2137 కుటుంబాలకు రూ.17 కోట్లపైనే అందజేసి సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. అర్హతవుండి సంక్షేమ పథకాలు అందనివారు తమ దష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, వెలుగు ఎపిఎం ఆంజనేయులు, తిమ్మారెడ్డి, ఉప సర్పంచి పార్వతి, ఎంపీటీసీ ఓబులేష్, మాజీ సర్పంచులు కరణం భీమిరెడ్డి, మేకల పంపాపతి, వైసిపి నాయకులు ఉమాశంకర్, మాల్యం ఎర్రన్న, కోనప్ప గారి జయరాములు, ప్రసాద్, తిమ్మాపురం రాముడు, పెద్ద వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ఉరవకొండ : కూడేరు మండలం శివరాంపేట గ్రామానికి చెందిన వాలంటీర్ గొర్ల శ్రీకాంత్‌ను గత ఏడాది గుర్తుతెలియని వ్యక్తులు పొలంలో హత్య చేసిన విషయం విధితమే. దీంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. శ్రీకాంత్ తల్లిదండ్రులు వెంకటేష్, లక్ష్మిదేవి తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డికి విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్సీ బాధిత కుటుంబానికి సిఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులను కోరారు. వారి అభ్యర్థనను పరిశీలించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయంగా మంజూరు చేశారు. మంగళవారం ఆ చెక్కును ఎమ్మెల్సీ శివరామిరెడ్డి కొనకొండ్ల గ్రామంలో బాధిత కుటుంబానికి అందజేశారు.

పూల శ్రీనాథ్‌రెడ్డికి డాక్టరేట్

అనంతపురం : పూల శ్రీనాథ్‌రెడ్డికి శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయన ఎంబిఎ విభాగంలో రిటైర్డ్ ప్రొఫెసర్ క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాల పనితీరు మూల్యాంకనం' అనే అంశం మీద పరిశోధన చేశారు. ఈ సందర్భంగా శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు జిల్లాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పని తీరు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై తమ పరిశోధన ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశామన్నారు. తన పరిశోధన పూర్తవడానికి సహకరించిన గైడ్ రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డికి, వర్సిటీ వీసీ రామకృష్ణారెడ్డికి, ఎంబిఎ విభాగం సిబ్బందికి, వర్సిటీ యంత్రాంగానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పెద్దవడుగూరు మండలం ఆవులాంపల్లి సమీపంలో ద్విచక్రవాహనం బోల్తాపడి తీవ్రంగా గాయపడిన యతిరాజు ఆచారి (35) మంగళవారం మృతిచెందినట్లు ఎస్ఐ రాజశేఖరరెడ్డి తెలిపారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు చెప్పారు. మృతుడు పెద్దవడుగూరులోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టుకునే ఉద్యోగిగా పనిచేసేవాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

క్రీడాపోటీల కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాయదుర్గం

ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 28, 29, 30 తేదీలలో రాయదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్న క్రీడా పోటీలకు సంబంధించిన కరపత్రాలను మున్సిపల్ ఛైర్ పర్సన్ పోరాళు శిల్ప మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు అంజి, ఎఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కుమార్ నాయక్, కొట్రేస్, మండల కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. రాయదుర్గం తాలూకాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాల విద్యార్థులకు ఈనెల ఆఖరున క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిట్, పరుగు పందెం, లాంగ్ జంప్ మొదలైన పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలలో పాల్గొనదలచిన వారు ఈనెల 26వ తేదీలోగా ఎంట్రీ రుసుము చెల్లించి తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు సభ్యులు బండి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒటిపిఆర్ఐలో ప్రాంగణనియామకాలు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జేఎన్టీయూ అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధన సంస్థలో బుధవారం ప్రాంగణ నియామకాలు చేపట్టనున్నట్లు సంచాలకులు ఆచార్య బి.దుర్గాప్రసాద్ తెలిపారు. గత సంవత్సరం ఉత్తీర్ణులైన, ప్రస్తుతం చివరి సంవత్సరం విధ్యనభ్యసిస్తున్న బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ ప్రాంగణ నియామకాలలో ఒటిపిఆర్ఐ కళాశాల శిక్షణ, నియామకాల కోఆర్డినేటర్ ఎం.మహేష్ పాల్గొంటారని తెలియజేశారు.

భూరీసర్వే పనులు పూర్తిచేయండి

ఆర్డీవో నిశాంత్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

భూ రీసర్వే పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆర్డీవో నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆర్‌డిటి ఎకాలజీ సెంటర్ నందు రీ సర్వే, ల్యాండ్ రికార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మిగులు భూములపై రీ సర్వే పనులు సహకాలంలో పూర్తి చేయాలన్నారు. తహశీల్దార్లకు, విలేజ్ రెవెన్యూ అధికారులకు రిసర్వే రికార్డులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డిఐ వెంకటరత్నం, సూర్యనారాయణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కుందుర్పి

దళితుల సమస్యలను పరిష్కరించాలిని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శివమూర్తి ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివమూర్తి మాట్లాడుతూ బసాపురం, అప్పిలేపల్లి గ్రామాల్లోని దళితులకు భూ పంపిణీ కార్యక్రమాల్లో బి పట్టాలు పంపిణీ చేశారన్నారు. భూ హద్దులు చూపకుండా రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తుండడం దారుణమన్నారు. కుందుర్పి మండల కేంద్రంలోని దళిత కాలనీలో సమస్యలను పరిష్కరించాలని రెండేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. సర్వేచేసి హద్దులు చూపకపోతే తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ కుమార్, రవితేజ, దుర్గేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అకతాయిల ఆగడాలను అరికట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల కళాశాల, పాఠశాల ముఖద్వారం ఎదుట ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయని, వాటిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్పకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా ఆకతాయిలు బాలికల పట్ల అగడాలు చేస్తున్నారన్నారు. కొంతమంది విద్యార్థినులు వేధింపులను భరించలేక చదువులను మధ్యలోనే ఆపేశారన్నారు. చాలామంది విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు చెప్పుకోలేక మానసికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆకతాయిలపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉరవకొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు సింహాద్రి, రజినీకాంత్, సహాయ కార్యదర్శి మహేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

ఆర్డీటీ ఆధ్వర్యంలో స్థానిక జెడ్‌పి హైస్కూల్లోని విద్యార్థులకు మంగళవారం సైకిళ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ నారాయణరెడ్డి, సావిత్రి, హెచ్ఎం శశికళ హాజరై మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిరుపేద విద్యార్థులను గుర్తించి వారికి సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పెద్దపప్పూరు, చింతలపల్లె, జూటూరు, తిమ్మంచెరువు, గార్లదిన్నె, పసులూరు, పెద్దయక్కలూరు, తబ్జుల, ధర్మాపురం, చాగల్లు గ్రామాలకు 61 మంది బాల బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఏరియా టీమ్ లీడర్ రామాంజనేయులు, సిఒలు ఓబులేసు, చంద్ర, శ్రీనివాసులు, ఆదినారాయణ, గ్రామ లీడర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌కు అనుహ్య స్పందన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయచౌదరి, ఆయన కుమారుడు ఉన్నం మారుతి చౌదరి స్థానిక ఆర్డీటీ ఆసుపత్రి, ఎన్టీఆర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత అన్నా క్యాంటీన్‌కు అనూహ్య స్పందన వస్తోంది. క్యాంటిన్‌ను ఏప్రిల్ 20వ తేదీన ప్రారంభించారు. మంగళవారంతో 199 రోజులు గడిచాయి. ఆర్డీటీ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు మధ్యాహ్నం నిర్వహించే ఎన్టీఆర్ క్యాంటీన్ వద్దే భోజనం చేస్తున్నారు. సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఎర్రంపల్లి మాగం ఈరన్న, గూబనపల్లి రమేష్, చిన్నంపల్లి ఉప సర్పంచి వీరేష్, దురదకుంట శ్రీరాములు పాల్గొని అన్నం వడ్డించారు.

ఆర్డీటీ ఆసుపత్రి వద్ద అన్న క్యాంటిన్ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు